


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబరు 24, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కూల్చివేతలు ఆపండి

- బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు
- దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారించండి



హైదరాబాద్, సెప్టెంబర్ 23: చెరువులు, నాలాలపై అక్రమణలను కూల్చి వేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. మిగతా 2 లో



## టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

- ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు..
- టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత
- గత పాలకులు ప్రభుత్వ ఆస్తులనే తనఖా పెట్టేశారు
- టీటీడీ, దేవదాయ శాఖ ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా?
- నిరర్థక ఆస్తులంటూ శ్రీవారి ఆస్తులకే ఎసరు పెట్టాలనుకున్నారు
- గత పాలక మండళ్ల నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయాలి
- సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి



## సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డుతోనే!

- అమలవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం.. కార్డులపై సీఎం సమీక్ష
- ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణ, గ్రామీణ ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టు
- డిజిటల్ కార్డులో కుటుంబంలోని ప్రతి సభ్యుడి హెల్త్ ప్రొఫైల్: రేవంత్

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతి పథకానికి ఇకపై ఒకే కార్డు ఆధారం కానుంది. అదే డిజిటల్ కార్డు. ప్రతి కుటుంబానికీ ఇచ్చే ఈ డిజిటల్ కార్డులో కుటుంబసభ్యుల వివరాలన్నీ నమోదై ఉంటాయి. ఆరోగ్య, సంక్షేమ పథకాలతో పాటు రేషన్ సరుకులకు సైతం ఉపయోగపడేలా ఈ కార్డును రూపొందించనున్నారు. కుటుంబానికి చెందిన ఆధార్ కార్డు లేదా సెల్ నంబర్‌ను ఈ డిజిటల్ కార్డుతో అనుసంధానిస్తారు. ప్రస్తుతం కర్ణాటక, రాజస్తాన్, మహారాష్ట్ర, హరియాణా రాష్ట్రాల్లో కుటుంబ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ కార్డులో పొందుపరిచి ఉపయోగిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి అన్ని ప్రభుత్వ పథకాలకు చిప్ అమర్చిన ఒకే డిజిటల్ కార్డు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చింది. ఇందులో ఒక్కో పథకానికి ఒక్కో నంబర్‌ను కేటాయిస్తారు. తొలిదశలో ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఈ విధానాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. అయితే ప్రయోగాత్మకంగా అమల్లోకి తీసుకురావడానికి ముందే ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాన్ని అధ్యయనం చేయాలని, అక్కడ ఎదురవుతున్న సమస్యలు ఇక్కడ తలెత్తకుండా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అధికారుల బృందాన్ని అక్కడకు పంపించాలని నిర్ణయించారు.

**అన్ని రికార్డులు ఒకే దగ్గర..:** కేవలం ఆరోగ్యానికి సంబంధించిన అంశాలే కాకుండా.. ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, ఆ కుటుంబ సభ్యులకు అందుతున్న పథకాల వివరాలను కూడా

(మిగతా 2వ పేజీలో)



## కేజ్రీ కోసం కుర్చీ ఖాళీగా..

### రామాయణంలో భరతుడిలా పాలిస్తా!

- ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆతిశీ వ్యాఖ్యలు
- నెలలు భరతుడిలా పాలన! కేజ్రీవాల్ మళ్లీ సీఎం అయ్యేదాకా
- ఆయన కుర్చీ అలాగే ఉంటుంది సీఎం ఆఫీసులో రెండో కుర్చీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం బాధ్యతలు చేపట్టిన ఆమె.. పక్కనే పాత సీఎం అరవింద్ కేజ్రీవాల్ కుర్చీని ఖాళీగా ఉంచారు. ఆయన వాడిన కుర్చీ పక్కనే మరో కుర్చీలో కూర్చొని ఆతిశీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో సన్నివేశాన్ని ప్రస్తావించారు. రాముడు వనవాసానికి వెళ్లిన సమయంలో భరతుడు రాజ్యాన్ని ఏలాల్సి వచ్చిందన్నారు. అప్పుడాయన రాముడి పాదుకలు సింహాసనంపై ఉంచి బాధ్యతలు నెరవేర్చారని గుర్తుచేశారు. ఇప్పుడు తనదీ అదే పరిస్థితి అని ఆతిశీ చెప్పారు. భరతుడి స్ఫూర్తితోనే తాను నాలుగు నెలల పాటు ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మళ్లీ ఆమ్ ఆద్మీ పార్టీకే పట్టం కడతారని, అరవింద్ కేజ్రీవాల్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. "ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌దే. ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

## ఆర్ఆర్ఆర్‌కు వరల్డ్ బ్యాంక్ నిధులు..



- ఇతర రోడ్ల అభివృద్ధికి కూడా.. దక్షిణభాగం అలైన్‌మెంట్
- ఖరారు కోసం రంగంలోకి కమిటీ
- స్మార్ట్, ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ రోడ్లు
- ఫ్యూచరిస్టిక్ ఆటోమేటెడ్ కన్‌స్ట్రక్షన్ విధానంలో నిర్మిస్తాం
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి భేటీ



2లో

## 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాల సాగు

- ఈసారి 88 లక్షల టన్నుల సన్నాల దిగుబడి అంచనా
- అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు
- మార్కెట్‌కు వచ్చే సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తాం
- 40 లక్షల ధాన్యం నిల్వ కోసం గోదాములు ఏర్పాటు చేసినట్లు వెల్లడి

## రాష్ట్రంలో ప్రజారోగ్యం అస్తవ్యస్తం



2లో

- బీఆర్ఎస్ 'ప్రజారోగ్య కమిటీ' సభ్యుల మండిపాటు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గాంధీ ఆస్పత్రిలో మాతాశిశు మరణాలు జరిగాయని ఆరోపణ
- గాంధీ ఆస్పత్రిలో పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- వారిని అడ్డుకున్న పోలీసులు.. ఆందోళనకు దిగిన కార్యకర్తలు
- ఎమ్మెల్యేలు సంజయ్, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అరెస్టు

# 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాల సాగు



హైదరాబాద్: వచ్చే జనవరి నుంచి రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇవ్వనున్న నేపథ్యంలో.. ఖరీఫ్‌లో రైతుల నుంచి సన్న వడ్లు కొనుగోలు చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు ఎన్నడూ లేనివిధంగా 36.80 లక్షల ఎకరాల్లో సన్న వడ్లను సాగు చేశారని.. సుమారు 88.09 లక్షల టన్నుల సన్న వడ్ల దిగుబడి ఉంటుందని అంచనా వేస్తున్నామని చెప్పారు. రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో 2024–25 ఖరీఫ్ పంట కొనుగోళ్లపై జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి ఉత్తమ్ చెప్పారు. సన్న, దొడ్డు వడ్లు కలిపి ఖరీఫ్‌లో 60.39 లక్షల ఎకరాల్లో సాగయ్యాయని, మొత్తంగా 1.46 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని వివరించారు. ఇందులో 91.28 లక్షల టన్నులు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సన్నాలు, దొడ్డు వడ్లను వేర్వేరు కేంద్రాల్లో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదు**

గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ఇకపై ధాన్యం ఇచ్చేది లేదని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ తొలివారంలో మొదలయ్యే ధాన్యం కొనుగోళ్లు జనవరి చివరి వరకు కొనసాగుతాయన్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల టన్నుల ధాన్యం నిల్వకు వీలుగా గోదాములను సిద్ధం చేసిందని చెప్పారు. ఖరీఫ్‌లో సేకరించిన సన్నాలను జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో అందిస్తామని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

# రాష్ట్రంలో ప్రజారోగ్యం అస్తవ్యస్తం



హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని.. మాతాశిశు మరణాలు, విషజ్వరాలు పెరిగిపోతు న్నాయని బీఆర్ఎస్ 'ప్రజారోగ్య కమిటీ' మండిప డింది. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదని, ఎమర్జెన్సీ పాలన అని ఆరోపించింది. గాంధీ ఆస్ప త్రిలో పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్తే పోలీ సులు అడ్డుకోవడం దారుణమని మండిపడింది.

**గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత.. నేతల అరెస్టులు..**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితుల అధ్యయనం కోసం బీఆర్ఎస్ పార్టీ డాక్టర్ టి.రాజయ్య నేతృత్వంలో.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌లతో కమిటీని వేసింది. సోమవారం ఉదయం తెలంగాణ భవన్ నుంచి గాంధీ ఆస్పత్రికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని.. మాతాశిశు మరణాలపై నిజనిర్ధారణ చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది. అయితే కమి టీకి నేతృత్వం వహిస్తున్న టి.రాజయ్యను పోలీ సులు ఉదయమే ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గృహ నిర్బంధం చేశారు. మిగతా ఇద్దరు సభ్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ మెతుకు ఆనంద్ పోలీసుల కళ్లు గప్పి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మరికొందరు పార్టీ నేతలతో కలసి గాంధీ ఆస్పత్రికి వెళ్లారు. పోలీసులు వారిని ఆస్పత్రి ప్రధాన గేటు వద్దే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత లు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరగ డంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు మాగంటి గోపీనాథ్, సంజయ్, మెతుకు ఆనంద్ లను అరెస్టు చేసి నారాయణగూడ ఠాణాకు.. ఇతర నేతలు, కార్యకర్తలను ఈడ్చుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించి బొల్లారం ఠాణాకు తరలించారు. మధ్యాహ్నం తర్వాత నేతలు, కార్యకర్తలను వదిలేశారు.

**రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి**

గాంధీ ఆస్పత్రి ఘటన తర్వాత తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రజారోగ్య కమిటీ సభ్యులు రాజయ్య, సంజయ్, మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లా డారు. సీఎం, మంత్రుల సమీక్ష లేకపోవడంతో.. రాష్ట్రంలో ప్రజారోగ్యం కుంటుపడిందని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు తగ్గిపోయాయని రాజయ్య ఆరోపించారు. నిజనిర్ధారణ కోసం గాంధీ ఆస్పత్రికి వెళ్లిన కమిటీ సభ్యులను పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో విష జ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వం నిద్రపోతోందని డాక్టర్ సంజ య్ విమర్శించారు. ఆస్పత్రుల్లో డొల్లతనం బయట పడుతుందనే తమకు అడ్డుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని డాక్టర్ మెతుకు ఆనంద్ మండిపడ్డారు. నిపుణులైన వైద్యులు లేకే, ఆస్పత్రుల్లో మరణాలు సంభవి స్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**మాతాశిశు మరణాలపై దాపరికం ఎందుకు?**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్న మాతాశిశు మరణాలపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దాపరికంగా వ్యవహరి స్తోందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోపించారు. గాంధీ ఆస్పత్రి బయట ఆయన మీడియాతో మాట్లాడారు. తాము నిర్మాణాత్మక అంశాలపైనే పోరాడుతు న్నామని, ప్రతిపక్షంగా ఇది తమ బాధ్యత అని చెప్పారు. సీఎం కార్యాలయం నుంచి వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సరైన సహ కారం లేదని ఆరోపించారు.

# టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

- ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు..
- టీటీడీ ఆస్తుల రక్షణ ప్రభుత్వ బాధ్యత
- గత పాలకులు ప్రభుత్వ ఆస్తులనే తనఖా పెట్టేశారు టీటీడీ, దేవదాయ శాఖ ఆస్తుల
- జోలికి వెళ్లకుండా ఉంటారా?
- నిరర్థక ఆస్తులంటూ శ్రీవారి ఆస్తులకే ఎసరు పెట్టాలనుకున్నారు
- శ్రీవాణి ట్రస్టు నిధులు మళ్లించేశారు
- గత పాలక మండళ్ల నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయాలి
- సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ విజ్ఞప్తి



అమరావతి, సెప్టెంబరు 23 : ప్రభుత్వ ఆస్తులను తనఖాలు పెట్టేసిన గత పాలకులు.. దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా? అనే సందేహం ప్రజల్లో ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'టీటీడీ ఆస్తులు, ఆభరణాలతో పాటు దేవదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలూ, సత్రాల ఆస్తుల వివరాలు, సదరు ఆస్తుల ద్వారా వస్తున్న రాబడినీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. తద్వారా దేవుడి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండటంతో పాటు ఆలయాల పాలక మండళ్లు జవాబుదారీతనంతో పని చేస్తాయి. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది' ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. టీటీడీకి సంబంధించిన ఆస్తులే కాకుండా దేవదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష అవసరమని సీఎం చంద్రబాబును కోరారు. 'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిపై అచంచల విశ్వాసంతో భక్తులు ఎంతో విశ్వాసంతో ఇచ్చిన ఆస్తులను నిరర్థకం అంటూ విక్రయించాలని వైసీపీ పాలనలోని టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చింది. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ఎందుకు ఉత్సాహపడింది? వారిని ఆ విధంగా నడిపించింది ఎవరనేది బయటకు తీస్తాం. స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించిన వారు కాపాడారా? అమ్మేశారా? అన్న సందేహాలు వస్తున్నాయి. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ క్రమంలో గత పాలక మండళ్లు టీటీడీ ఆస్తుల విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విజ్ఞప్తి చేస్తున్నా' అని పేర్కొన్నారు. 'వైసీపీ హయాంలో టీటీడీ పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని, ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారు. నిరర్థక ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించింది. ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న మేము బలంగా, బాధ్యతగా స్పందించడంతో వేలం ఆగింది' అని గుర్తు చేశారు. తిరుమల శ్రీవారికి కొన్ని శతాబ్దాలుగా రాజులు, భక్తులు ఇచ్చిన నగలు, ఆభరణాల జాబితాను కూడా పరిశీలించి, వాటి పరిస్థితిని కూడా గణించాలని టీటీడీ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. ఎందుకంటే స్థిరాస్తులను అమ్మేయాలని చూసిన వాళ్లు ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా పెడపోకడలతో ఏవైనా అవాంఛనీయ నిర్ణయాలు తీసుకున్నారా? అనేది తేల్చాల్సి ఉందన్నారు.

# ఎంపాక్స్ క్లేడ్ 1బీ తొలి కేసు




న్యూఢిల్లీ: ప్రపంచంలో 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్1' వేరియంట్ ఎంపాక్స్ వైరస్ భారత్‌లోకి అడుగుపెట్టింది. క్లేడ్ 1బీ పాజిటివ్ కేసు భారత్‌లో నమోదైందని సోమవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి కేరళకు తిరిగొచ్చిన 38 ఏళ్ల వ్యక్తిలో క్లేడ్ 1బీ వైరస్‌ను గుర్తించామని అధికారులు ప్రకటించారు. మలప్పురం జిల్లాకు చెందిన ఈ రోగి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. క్లేడ్ 1బీ వేరియంట్ కేసులు విజృంభించడతో ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించడం తెల్సిందే. విదేశాల నుంచి వస్తూ ఎంపాక్స్ రకం వ్యాధి లక్షణాలతో బాధపడేవారు తక్షణం ఆరోగ్య శాఖకు వివరాలు తెలపాలని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ సూచించారు. క్లేడ్2 వేరియంట్‌తో ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 26 ఏళ్ల రోగి కోలుకుని శనివారం డిశ్చార్జ్ అయ్యాడని ఆస్పత్రి వర్గాలు సోమవారం వెల్లడించాయి. హరియాణాలోని హిసార్‌కు చెందిన ఈ వ్యక్తి సెప్టెంబర్ ఎనిమిదో తేదీన ఆస్పత్రిలో చేరడం తెల్సిందే.

# సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డుతోనే!

ఈ డిజిటల్ కార్డులో పొందుపర్చనున్నారు. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులుంటే..ఆ కుటుంబానికి ఒక యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యూఐఎన్)ను కేటాయించి, కుటుంబసభ్యుల సంఖ్య ఆధారంగా ఆ యూఐఎన్‌కు బై నంబర్ కేటాయిస్తారు. ఆ బై నంబర్ ఎదురుగా ఆ కుటుంబ సభ్యుని పేరు, ఆ సభ్యుడి సమస్త సమాచారం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ డిజిటల్ కార్డు పూర్తిగా సురక్షితమైనదని, అన్నిరకాల రికార్డులు ఒకే దగ్గర అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కాగా కుటుంబంలోని ప్రతి ఇంటి సభ్యుని హెల్త్ ప్రొఫైల్ అందులో ఉండాలని, తద్వారా దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఇది ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సమాచారంతో పాటు, సంక్షేమ పథకాలు కూడా ఒకేచోట ఒకే క్లిక్‌తో లభ్యమవుతాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఎక్కడైనా సేవలు, రేషన్ పొందేలా..**

రాజస్థాన్, హరియాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కార్డులపై అధ్యయనం చేయాలని, వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి త్వరగా ఒక సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఉండాలని సూచించారు. లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా ఈ కార్డులు ఉండాలని అన్నారు. కుటుంబసభ్యులను జత చేయడం, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకునేలా ఉండాలని కూడా సీఎం సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పర్యవేక్షణకు జిల్లాల వారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు లక్ష

అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వేను రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. వక్ఫ్ బోర్డు భూముల అభివృద్ధి పరిచేందుకు అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి ఫలాలు కూడా ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, అధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీ కోసం కుర్చీ ఖాళీగా..

మరోసారి ఆయన్నే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. అప్పటి వరకు ఈ కుర్చీ సీఎం కార్యాలయంలోనే ఉంటుంది. కేజ్రీవాల్ పునరాగమనం కోసం ఎదురుచూస్తూ ఉంటుంది" అని ఆతిశీ చెప్పారు. ఢిల్లీ ఎనిమిదో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ (43).. ఈ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కురాలు. అలాగే మూడో మహిళ. అంతకు ముందు కాంగ్రెస్ తరఫున షీలా దీక్షిత్, బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్‌లు ఢిల్లీ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ప్రస్తుతం దేశంలో ఆతిశీ రెండో మహిళా ముఖ్యమంత్రి. ఇక ఆతిశీతో పాటు ఐదుగురు ఆప్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో నలుగురు పాతవారు కాగా.. ఒకరు కొత్త ఎమ్మెల్యే. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్‌తో పాటు గోపాల్‌రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్‌లు మంత్రులుగా ప్రమాణం చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా 13 శాఖలను చూసుకున్న ఆతిశీ.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా వాటిని తన వద్దే ఉంచుకున్నారు.

**ఇది రాజ్యాంగాన్ని అగౌరవపర్చడమే: బీజేపీ**

ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తీరును బీజేపీ తీవ్రంగా ఖండించింది. సీఎం ఆఫీసులో ఆమె కుర్చీ పక్కనే కేజ్రీవాల్ కోసం మరో కుర్చీని ఖాళీగా ఉంచడాన్ని తప్పుపట్టింది. ఆతిశీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారని బీజేపీ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ ఆరోపించారు. తన వ్యవహారశైలితో ఆమె సీఎం కార్యాలయాన్ని అవమానించారన్నారు. సీఎం ఆఫీసు డెస్కు లో రెండు కుర్చీలు వేయడం ద్వారా రాజ్యాంగాన్ని అగౌరవపర్చారని ఆరోపించారు. సీఎం ఆఫీసు గౌరవానికి భంగం కలిగించడమేగాక ఢిల్లీ ప్రజల మనోభావాలను కూడా కించపరిచేలా వ్యవహరించారంటూ ఆతిశీపై ధ్వజమెత్తారు.



# వారంలో ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో

## ఈ బుధవారం నుంచే కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో..
## షెడ్యూల్ విడుదల చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్: ప్రతీవారంలో ఇద్దరు మంత్రులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాల యమైన గాంధీ భవన్‌ను సందర్శించనున్నారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ షెడ్యూల్ విడుదల చేశారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పార్టీ కార్యకర్తలు, సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను గాంధీభవన్‌లో కలుస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఫిర్యాదులు, అర్జీలను ఆ రోజున తీసుకుంటారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆ షెడ్యూల్‌లో వివరించారు.

**మంత్రుల షెడ్యూల్ ఇలా...**

25 సెప్టెంబర్: దామోదర రాజనర్సింహ, 27 సెప్టెంబర్: శ్రీధర్‌బాబు, 2 అక్టోబర్: గాంధీ జయంతి (కార్యక్రమం లేదు), 4 అక్టోబర్ : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, 9 అక్టోబర్: పొన్నం ప్రభాకర్, 11 అక్టోబర్: సీతక్క, 16 అక్టోబర్: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, 18 అక్టోబర్: కొండా సురేఖ, 23 అక్టోబర్: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, 25 అక్టోబర్: జూపల్లి కృష్ణారావు, 30 అక్టోబర్: తుమ్మల నాగేశ్వరరావు




## సెప్టెంబర్ 23 బ్లాక్ డేగా ప్రకటిద్దాం నాలుగు లేబర్ కోడ్ ప్రతులు దగ్ధం

మిర్యాలగూడ, సెప్టెంబర్:-23 (వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పనికి తగ్గ వేతనం పొందే విధంగా కార్మికులు పోరాటం చేస్తారని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సిఐటియు నాయకులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి,సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజీమ్, వెంకన్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో త్వరలోనే మరో కొత్త రాజకీయ పార్టీ

**- తెలంగాణలో రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకొని ఉన్నాయి**

**- చేతివృత్తిదారులను కలుపుకొని బీసీ నినాదంతో దసరాకు తెరపైకి రానున్న కొత్త పార్టీ**

వార్త మిర్రర్ ప్రతినిధి: గొల్లూరి గణేష్ సాగర్

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఎంఐఎం, టీజేఎస్, కమ్యూనిస్ట్ లాంటి పార్టీలు ఉండగా.. ఇంకా చిన్న చిన్న పార్టీలు చాలానే ఉన్నాయి. కాగా.. ఇప్పుడు మరో కొత్త రాజకీయ పార్టీ దసరా సందర్భంగా పురుడుపోసుకునే అవకాశం ఉంది. అది కూడా బీసీ నినాదంతో రానున్నట్టు తెలుస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో రాజకీయంగా వెనకబడ్డ వారికి తోడుగా ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ ఎస్ యు ఉద్యమ నాయకులను కలుపుకొని, చేతివృత్తిదారుల సంఘాలను ఐక్యం చేస్తూ.! దసరాకు తెరపైకి రానున్న కొత్త రాజకీయ పార్టీ త్వరలో.. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్త పార్టీ ఎన్నికల బరిలో దిగాలని కసరత్తులు మొదలుపెట్టింది రాష్ట్రం నలుమూలల నుంచి విద్యావేత్తలు, కుల సంఘాల నాయకులు రిటైర్డ్ ఎంప్లాయిస్ ,యువజన, విద్యార్థి నాయకులతో నాగోల్ ప్రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయని. పార్టీ సిద్ధాంతాలను పార్టీ గుర్తును పార్టీ పేరును దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలలోనే తెలియపరుస్తానంటున్న ముఖ్య నేతలు నాగోల్ లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ పలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలుస్తుంది

## బతుకమ్మ ,దసరా పండుగలకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి

### యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో గ్రామ పంచాయతీలకు 9 నెలలుగా పైసా కూడా నిధులు ఇవ్వలేదు 5 నెలలుగా పారిశుద్ధ కార్మికులకు జీతాలు ,బకాయిలు లేవు తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే తెలంగాణలో ఘనంగా జరుపుకునే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ ఇక్కడి వారసత్వాన్ని ప్రపంచానికి చాటింది అలాంటి బతుకమ్మ పండుగకు దసరాకు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను ఘనంగా గ్రామాలలో నిర్వహిస్తారు పండుగలో వీధిలైట్లు చెరువుల దగ్గర బతుకమ్మ ఆటలకు ఏర్పాట్లు చేయడం లాంటి ఖర్చులతో గ్రామపంచాయతీ నిర్వహించాలి కనుక దసరా ఏర్పాట్లు కూడా గ్రామాలలో ఘనంగా నిర్వహించాలి కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ దసరాకు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించలేదని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి- తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

### - రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23

జూబ్లీహిల్స్ లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా గుత్త సుఖేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, నూతనంగా తెలంగాణ డైరీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు గుప్త అమిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని పార్టీ సమస్యలపై పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు రంగారెడ్డి జిల్లా సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిని తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని కోరారు ఈ కార్యక్రమంలో నీళ్ల లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు

## హైద్రాబాద్ లో నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ చెఫ్ కాంపిటీషన్స్ 2024



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి....సెంట్రల్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ -హైదరాబాద్ ప్రతిష్టాత్మకమైన నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ మరియు చెఫ్ కాంపిటీషన్స్, 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐ హెచ్ ఎం), హైదరాబాద్, ఈ సంవత్సరంలో అత్యంత ఉత్తేజకరమైన ఈవెంట్‌లలో ఒకటి-%×××%వ జాతీయ బడ్డింగ్ ప్రొఫెషనల్ పోటీ మరియు జాతీయ బడ్డింగ్ చెఫ్ పోటీని 23వ తేదీ నుండి నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. 25 సెప్టెంబర్ 2024 వరకు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ భారతదేశం నలుమూలల నుండి 21 హాస్పిటాలిటీ మరియు క్యులినరీ ఇన్‌స్టిట్యూట్‌లను ఒకచోట చేర్చుతుంది.తరువాతి తరం హాస్పిటాలిటీ నిపుణులు మరియు చెఫ్‌ల సృజనాత్మకత, నైపుణ్యం మరియు ఆవిష్కరణలను హైలైట్ చేస్తూ, యువ ప్రతిభకు శక్తివంతమైన ప్రదర్శనగా పోటీలు హామీ ఇస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భాగస్వామ్యంతో, ఈ ప్లాట్‌ఫారమ్ ట్రావెల్ మరియు టూరిజం పరిశ్రమ యొక్క భవిష్యత్తు తారలను చర్యలో చూసేందుకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది, ఎందుకంటే వారు పరిశ్రమ అనుభవజ్ఞుల బృందంచే మూల్యాంకనం చేయబడతారు. గమనించవలసిన ముఖ్య సంఘటనలు: నేషనల్ బడ్డింగ్ ప్రొఫెషనల్ పోటీ: పిట్చారెస్ట్ - ఎఫ్ అండ్ బి బిజినెస్ ప్లాన్ ప్రెజెంటేషన్: భవిష్యత్ ఎఫ్ అండ్ బి వెంచర్‌ల కోసం సృజనాత్మక వ్యూహాలు. హస్టిల్ - కాక్‌టెయిల్ తయారీ పోటీ: బార్టెండర్లు-కాబోయే వస్తువులను కదిలించారు. ఫ్లోరెస్క్యూ - ఫ్లవర్ అరేంజ్‌మెంట్ కాంపిటీషన్: చక్కదనం మరియు కళాత్మకత యొక్క పూల ప్రదర్శన. హోటల్ ఎకోథాన్ %-% సస్టైనబుల్ హోటల్స్ ఇనిషియేటివ్: పర్యావరణ అనుకూల హోటల్ అభ్యాసాల కోసం గ్రీన్ ఆవిష్కరణలు. స్మైల్ - రిసెప్షన్ స్కిల్స్ కాంపిటీషన్: అతిథి సంబంధాలలో ఆకర్షణ మరియు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించడం. ఇన్నోవ్-%ూ×% - ఫ్రంట్ ఆఫీస్ కార్యకలాపాలలో %ూ×%ని సమగ్రపరచడం: హాస్పిటాలిటీలో సాంకేతికత యొక్క భవిష్యత్తుపై ఒక సంగ్రహావలోకనం. సెల్ మీ ఈ పెన్ - సేల్స్ టాక్టిక్స్ కాంపిటీషన్: సృజనాత్మకత అమ్మకాలను ఎంత దూరం తీసుకువెళుతుంది? టేకాఫ్ %-% ప్రోడక్ట్ లాంచ్ కాంపిటీషన్: ఫ్లెయిర్ మరియు ఇన్నోవేషన్‌తో ఆలోచనలను రియాలిటీగా మార్చడం. జాతీయ బడ్డింగ్ చెఫ్ పోటీ: ఇంటర్నేషనల్ సర్ప్రైజ్ బాస్కెట్ కాంపిటీషన్: ప్రపంచాన్ని ప్లేట్‌లోకి తీసుకువచ్చే పాక సవాలు. బేకరీ మరియు పాటిస్సేరీ పోటీ: బేకింగ్ మరియు డెజర్ట్ తయారీ కళలో ఒక మధురమైన ప్రయాణం. ప్రామాణికమైన ప్రాంతీయ భారతీయ వంటల పోటీ: భారతదేశ పాక వారసత్వం యొక్క గొప్ప మరియు విభిన్న రుచులను జరుపుకోవడం. ఈ మూడు-రోజుల ఈవెంట్ కేవలం పోటీ మాత్రమే కాదు, ప్రయాణ మరియు పర్యాటక రంగంలో పాక నైపుణ్యాలు, సుస్థిరత మరియు వృత్తి నైపుణ్యాల సరిహద్దులను ముందుకు తెస్తూ సృజనాత్మకత మరియు శ్రేష్ఠతకు సంబంధించిన వేడుక. పరిశ్రమ నాయకులు తీర్పులు ఇవ్వడం మరియు మార్గదర్శకత్వం చేయడంతో, పాల్గొనేవారు అమూల్యమైన అంతర్దృష్టులు మరియు ప్రయోగాత్మక అనుభవాన్ని పొందుతారు, వారి భవిష్యత్ కెరీర్‌లకు వారిని సిద్ధం చేస్తారు.మీరు ఆహారం, ఆవిష్కరణలు లేదా ఆతిథ్యం పట్ల మక్కువ కలిగి ఉన్నా, పరిశ్రమ భవిష్యత్తును రూపొందించే ప్రతిభను మరియు ఆలోచనలను చూసేందుకు ఈ ఈవెంట్ ఒక మిస్ చేయలేని అవకాశం. ఈ అద్భుతమైన హాస్పిటాలిటీ ప్రదర్శన కోసం మాతో చేరండి మరియు అత్యున్నత కోసం పోటీపడుతున్న ప్రకాశవంతమైన యువ నిపుణుల కోసం ఉత్సాహంగా ఉండండి!

## సైబర్ సత్యాగ్రహాన్ని ప్రారంభించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి

**సందీప్ మఖ్తల నాయకత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమంలా తీసుకెళ్లేందుకు సన్నాహాలు**

**- సైబర్ సత్యాగ్రహ అవార్డు డిజైన్ చేయనున్న నోబెల్ శాంతి బహుమతి రూపకర్త**

**- ప్రపంచ ప్రముఖులచే పీస్ ప్రతిజ్ఞ**

**- సైబర్ సత్యాగ్రహ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైబర్ శాంతి సదస్సుల నిర్వహణ, కంప్యూటర్ అక్షరాస్యత, సైబర్ వయొలెన్స్ పై పరిశోధనలు**




మెక్సికో, సెప్టెంబర్ 23(వార్త మిర్రర్) సైబర్ సత్యాగ్రహ ఉద్యమాన్ని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి నేడు అధికారికంగా ప్రారంభించారు. టెక్నాలజీ రంగంలో అంతర్జాతీయంగా పేరొందిన సందీప్ మఖ్తల రూపొందించిన సైబర్ సత్యాగ్రహాన్ని నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల అంతర్జాతీయ సమావేశ సందర్భంగా నేడు సత్యార్థి ఆవిష్కంచారు. మహాత్మగాంధీ యొక్క అహింసావాదం స్ఫూర్తిగా రూపొందించబడిన సైబర్ సత్యాగ్రహ డిజిటల్ రంగంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని ఈ సందర్భంగా సత్యార్థి ఆకాంక్షించారు. సాంకేతికత వాడకం పెరిగిపోతున్న తరుణంలో సరైన సత్యాగ్రహాన్ని రూపొందించారని సందీప్ మఖ్తలను కైలాస్ సత్యార్థి అభినందించారు. టెక్నాలజీని మనుషుల కోణంలో ఉపయోగించడం మరియు మరింత విలువల ఆధారిత విధంగా వినియోగించడం ఉద్దేశంగా సైబర్ సత్యాగ్రహ పని చేస్తుంది. సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగిస్తున్న ఈ తరుణంలో అహింసాయుత విధానాలను అవలంభించేందుకు కావాల్సిన అంశాలను పొందుపరుస్తూ సైబర్ సత్యాగ్రహాన్ని రూపొందించారు. సైబర్ హింస, తప్పుడు సమాచారం, సాంకేతిక విధానంలో దుర్భాషలాడటం వంటివి నిరోధించడం మరియు ఆన్‌లైన్ ఎథికల్ బిహేవియర్ పెంపొందించడం, శాంతి స్థాపనకు సాంకేతికతను సరైన రీతిలో వినియోగించడం లక్ష్యంగా సైబర్ సత్యాగ్రహ రూపొందించబడింది. సైబర్ సత్యాగ్రహ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైబర్ పీస్ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, డిజిటల్ లిటరసీ ప్రచారాలు, శాంతి కోసం టెక్నాలజీ వినియోగం, సైబర్ వయొలెన్స్ పై పరిశోధన మరియు అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సైబర్ పీస్ ప్రతిజ్ఞలను నిర్వహించనుంది. ఈ కార్యక్రమాల ద్వారా యువత, పరిశోధకులు, వివిధ ప్రచారా ఉద్యమకారులు పాలుపంచుకునేలా చేయడం ద్వారా శాంతియుతమైన మరియు సురక్షితమైన సైబర్ ప్రపంచాన్ని సమాజానికి అందించడం సాధ్యమవుతుంది. ఈ మేరకు ప్రతి ఏటా సైబర్ సత్యాగ్రహ అవార్డును సైతం ఈ రంగంలో విశేష కృషి చేసిన వారికి ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా సందీప్ మఖ్తల మాట్లాడుతూ, సైబర్ సత్యాగ్రహ కేవలం ఒక ప్రచార అంశం కాదని వెల్లడించారు. "అంతర్జాతీయ డిజటల్ శాంతి కోసం రూపొందించబడిన సైబర్ సత్యాగ్రహలో భాగంగా అన్ని విభాగాలకు చెందిన ప్రజలు అంటే ప్రభుత్వ విధానాల రూపకర్తలు, టెక్నాలజీ వినియోగదారులు, శాంతి ప్రచారకులు వంటి వారిని భాగం చేసి ఆన్‌లైన్లో సరైన ప్రవర్తనను కలిగి ఉండేందుకు అంతర్జాతీయ స్థాయిలో కృషి చేస్తాం" అని వెల్లడించారు. కైలాస్ సత్యార్థి చేత అధికారికంగా ఆవిష్కరించడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో సైబర్ సత్యాగ్రహ గుర్తింపు పొందింది. తద్వారా డిజిటల్ రంగంలో అహింసాయుత విధానలు పాటించేందుకు, సురక్షిత విధానాలు పొందుపర్చేందుకు శాంతి స్థాపనకు మార్గం సుగమం అవుతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి సతీమణి సుమేధా కైలాష్, సుప్రసిద్ధ నోబెల్ శాంతి బహుమతి మెడల్ రూపకర్త మిగుయెల్ పిరాజా మెనెండెజ్, పలువురు అంతర్జాతీయ ప్రముఖులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.



## కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు

### మెడల్స్ సాధించిన సత్యం టెక్నో స్కూల్ విద్యార్థులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23యూసుఫ్గూడ లో కొట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్షిప్ ,పోటీలు నిర్వహించగా పెద్ద అంబర్పేట్ సత్యం టెక్నో స్కూల్ విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు, కరాటే ఛాంపియన్షిప్ పోటీలో విద్యార్థులు పలు మెడల్స్ సాధించారు ప్రశంస పత్రాలను అందుకున్నారు.మాస్టర్ స్వామి ఆధ్వర్యంలో మెడల్స్ అందుకున్న విద్యార్థులను ప్రముఖులు కరాటే ఛాంపియన్షిప్ నిర్వాహకులు అభినందించారు ఈ సందర్భంగా మాస్టర్ స్వామి మాట్లాడుతూ నేటి సమాజం లో విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు కరాటే లాంటి శిక్షణ అవసరమని అన్నారు.ఆత్మరక్షణకు శరీర ధృఢత్వానికి మెరుగైన క్రీడల కోసం విద్య కోసం ఉపయోగపడుతుందని అన్నారు . నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో గెలుపొందిన విద్యార్థులు నిహారిక, విక్రాంత్ గోల్డ్ మెడల్ సాధించారు, తేజస్విని ,కీర్తన, ధీరజ్ హన్సిక సిల్వర్ మెడల్స్ ని సాధించారు విద్యార్థులని సత్యం టెక్నో స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లితండ్రులు ప్రముఖులు విద్యార్థులను అభినందించారు



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన చినవర్తి ఎరుకలి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి ధారమోని గణేష్ ద్వారా తీసుకువెళ్లాగా మృతురాలు ఎల్లమ్మ కుటుంబానికి తమ ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్య మరియు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోణి గణేష్, గ్రామ పెద్దలు ఇప్ప సాయిబాబు గారు, శ్రీను,చిన్న సాయిలు, ఎల్లయ్య , మురళి తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

### -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23

పురపాలక సంఘం రాయికల్ వారి ఆదేశానుసారం... కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా, సోమవారం రోజు ప్రగతి పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి,ఎస్ హెచ్ ఎస్ 24 ఆకృతిలో విద్యార్థులను కూర్చోబెట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి శుభ్రతతో పాటు,పరిసరాలను, చదువుకునే పిల్లలు వారి తరగతి గదిని, పాఠశాల ప్రాంగణాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23

జూబ్లీహిల్స్ లోని తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ గుత్తా అమిత్ రెడ్డి తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సేఫ్టీ మోకులను యాదాద్రి భువనగిరి జిల్లా గీతా కార్మికులకు అందజేయాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి బీసీ సర్దార్ సర్వాయి పాపన్న కమ్యూనిటీ హాల్ లను అన్ని గ్రామాల్లో నిర్మించేందుకు కృషి చేయాలని తెలంగాణలోని అన్ని మండల కేంద్రాలలో నీరా సెంటర్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గుత్త అమిత్ రెడ్డిని కోరారు తాను సానుకూలంగా స్పందిస్తూ గౌడన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు అన్నారు



## తండ్రి జ్ఞాపకార్థం ప్రయాణికులకు హెల్మెట్ల పంపిణీ.

కల్వకుర్తి,ఊర్కొండ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలం కాల్వతండా(రాచాలపల్లి) గ్రామానికి చెందిన పాత్లావత్ అనసుజ శంకర్ నాయక్ రెండవ వర్ధంతి సందర్భంగా తన కుమారులు పాత్లావత్ ప్రశాంత్,పవన్ నాయక్ లు ఊర్కొండ మండల కేంద్రంలో స్టేజి దగ్గర తన తండ్రి జ్ఞాపకార్థం ద్విచక్ర వాహన దారులకు వారి క్షేమం కోసం ప్రాణాపాయాలని నుంచి రక్షణ కోసం హెల్మెంట్లు ధరించి క్షేమంగా ఉండాలని ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాల జనార్దన్ రెడ్డి,గిరి నాయక్, ఏఎస్ఐ నరసింహులు. మండల నాయకులు మేకల శ్రీనివాసులు,ఓర్సు ఆంజనేయులు,బాలు నాయక్,లక్ష్మారెడ్డి,సందీప్ కుమార్,మోతిలాల్ రాజు నాయక్,వెంకటరెడ్డి, రవి నాయక్,మరియు వివిధ గ్రామ యువకులు పాల్గొన్నారు.



## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.

కల్వకుర్తి సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:– హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డులో జంతు కళేబరాలతో తయారు చేసిన నూనె ను లడ్డులో వాడడం నీచమైన చర్య అని ఇలాంటి చర్యకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని హిందూ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఇదంతా జరుగుతుంటే దేవస్థాన కమిటీ ఏం చేస్తుంది అని హిందువులు తమ భావోద్వేగాని వ్యక్తం చేశారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును అపవిత్రం చేశారంటూ హిందువులు భారీ ఎత్తున కల్వకుర్తిలో నిరసన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖను రాజకీయ నాయకులకు,వ్యాపారవేత్తలకు కాకుండా మత పెద్దలకు,భక్తులకు అప్పగించాలని వ్యాఖ్యానించారు.అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ ముందు బేటాయించి వినతి పత్రాన్ని అందించారు.లడ్డుని అపవిత్రం చేసిన వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీలో నిరసనలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.గిరిధర్ రెడ్డి,సురేందర్ గౌడ్,కృష్ణ గౌడ్,బృంగి వివేకానంద,బోడ నరసింహ,వి.నరేష్ గౌడ్,ఎం.శ్రీనివాసులు,గంగాధర్ చారి,బలరాం,కే.సాయికుమార్,రవి గౌడ్,ఏం.మల్లికార్జున్,రాఘవేందర్ గౌడ్,మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ధోభీఘాట్లకు ప్రభుత్వం స్థలాలను కేటాయించాలి - గోపి రజక

### ప్రభుత్వ నిధులతో కమ్యునిటీ హాల్ నిర్మించాలి - సి.మోహన్

వికారాబాద్, సెప్టెంబర్ 23(వార్త మిర్రర్):వికారాబాద్ జిల్లా కోడంగల్ అంగడి రాయిచూర్ మండలంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల ఇన్చార్జ్ సి.మోహన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన గ్రామ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ఉపాధ్యక్షులు సి.బాలప్ప హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉతకడానికి అనేక ఇబ్బందులు పడుతున్న రజక కులస్తులకు ప్రతి గ్రామంలో ఒక ఎకరా భూమి కేటాయించి అందులో ధోబి ఘాట్ నిర్మించి ప్రభుత్వ నిధులతో బోరు వేసి కమ్యూనిటీ హాల్ కట్టించాలని ఈ సందర్భంగా వారు అన్నారు మండల ఇన్చార్జి సి.మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉతకడానికి చెరువులు కుంటలు సుదూర ప్రాంతాల్లో ఉండడం చేత ఒంటరి మహిళలకు ఇబ్బంది అవుతుందని కాబట్టి గ్రామాలకు సమీపాన ఒక ఎకరా భూమి కేటాయించి ధోభీఘాట్ నిర్మించాలని అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కింద బడ్జెట్ ని కేటాయించాలని కొడంగల్ నియోజకవర్గంలో రజక స్త్రీలు ఉతకడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని పనికి తగ్గ వేతనం లేదని తన ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమం సతీష్,పకిరప్ప, రాములు తదితరులు హాజరయ్యారు.



## ప్రాచీన శివాలయంలో ఆవరణలో అక్రమంగా చెట్లు నరికివేత - పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

సంస్థాన్ నారాయణపుర్, సెప్టెంబర్ 23(వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని సర్వేలు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయం సంబంధించిన చెట్లను అక్రమంగా చెట్లను గుట్టు చప్పుడుగా సుమారు నాలుగు రోజులుగా గడుస్తున్న పట్టించు కోకపోవడం ఆశ్చర్యంగా ఉందని గ్రామ ప్రజలు అన్నారు.దీనికి సంబంధించిన ఆలయ చైర్మన్ వర్థం రవి ని సంప్రదించగా, నాకు ఎలాంటి సమాచారం లేకుండానే గుడికి సం బంధించిన వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్న రైతు కొట్టిస్తున్నాడని సమాచారం తెలిసింది అని ఆయన అన్నాను.గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి తప్పు మరెప్పుడూ జరగకుండా ఆలయ చైర్మన్ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు ప్రజల నుండి వచ్చాయి

మిర్యాలగూడ సెప్టెంబర్ 23:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ప్రజావాణిని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ సోమవారం ఉదయం 10: 30గంటలకు ప్రారంభించారు. ప్రజావాణికి డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు పాల్గొనగా సుమారు 14 దరఖాస్తులు, ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి. మిర్యాలగూడ మండల తహసీల్దార్ కు 3, మాడ్గులపల్లి తహసీల్దార్ కు 1, ఇఇ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 1, నీటిపారుదల శాఖ డిఇఇకు 1, తహసీల్దార్ దామరచర్ల 3, నీటిపారుదల శాఖ ఈఈ డివిజన్–3 కు ఒక, మున్సిపాలిటీకి 3 దరఖాస్తులు వచ్చాయని సబ్ కలెక్టర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖ అధికారులకు పంపించడం జరిగిందని, సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ శివారులోని రైస్ మిల్లు జలకాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్నారని చర్యలు తీసుకోవాలని టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సైదానాయక్ ఫిర్యాదులో కోరారు. అదే విదంగా అందరికీ రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ఉబ్బపల్లి కాశయ్య ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కు అక్టోబర్ 8, 2023లో కేటాయించిన 2 గుంటల భూమిని తమకు ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎండీ. నాజర్ మీర్జా సమర్పించిన ఫిర్యాదులో కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్



కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎడిఎ బి. దేవ్ సింగ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, డిఎల్పిఓ రాఘవరావు, ఎఎస్పిడబ్లుఓ వెంకటకృష్ణ, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్, డిఇఇ గోపినాథ్, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమాబేగం, మండల పశువైద్యాధికారి డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ చీఫ్ ను కలిసిన టి ఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 23 ....రాష్ట్రం లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యన్ని కాపాడాలని,బీసీ డిక్లరేషన్ , చట్టసభలలో బీసీ ల ప్రాధాన్యత కార్యచరణ చేపట్టాలని టీసీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్ మరియు కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంపాల రాజేష్ మాట్లాడుతూదాదాపు 136 బీసీ కులాలు ఉన్న తెలంగాణ రాష్ట్రం లొ ఇప్పటికీ 120 కులాలకి పైగా అసెంబ్లీ కి వెళ్లలేకపోయారన్నారు. ప్రతి సార్వత్రిక ఎన్నికలలో బీసీ ల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుంది.77 ఏండ్ల స్వతంత్ర భారతం లొ ఒక్కసారికూడా శాసనసభలో చోటుదక్కించుకుని కులాలు చాలా ఉన్నాయన్నారు. లక్ష జనాభా ఉన్న వాళ్లు ప్రతిసారి 7 శాతం ఎమ్మెల్యే లు అవుతుంటే 60 శాతం ఉన్న మనం కనీస అర్హత పొందలేకపోతున్నామని పేర్కొన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐన బీసీ ప్రాధాన్యతని పెంచే విధంగా విడివిధానాలను వెలువరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ.రాబోయే కాలంలో బీసీ ల జంగ్ సైరన్ మోగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు రంగాషాయి బట్, ఉస్మానియా విద్యార్థి నాయకులు సోమేశ్,వెంకీ,గణేష్, టీఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు విద్యార్థి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు........టీఎస్ఎఫ్ కి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ప్రత్యేక అభినందన...తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ టి ఎస్ ఎఫ్ గత పది సంవత్సరాలుగా ఎటువంటి లాభపక్ష లేకుండా నిస్వార్థంగా విద్యార్థుల పక్షణ నిలబడుతూ నిరంతరం పోరాటం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను యూనివర్సిటీ స్థాయికి తీసుకొచ్చి వారికి జీవితంలో ఉపాధి కల్పించేంతవరకు టిఎస్ఎఫ్



అందిస్తున్న తోడ్పాటును టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు.ఈ సందర్భంగా టిఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతోమంది విద్యార్థి నాయకులను చూశానని తాను స్వయంగా విద్యార్థి నాయకుడిగా పని చేశానని రాజేష్ గారి మనస్తత్వం అందరికీ భిన్నమైందని ప్రశంసించారు.

# విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

### ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల బతుకులు మారవా.......?

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

దేవరకొండ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య ఈ దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాలలు వేసి ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా రాష్ట్రంలో 540 గురుకులాలు ఉంటే ఆ గురుకులాల సమస్యల ను పట్టించుకునే నాధుడే కరువయ్యారనిన్నారు స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకునే విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉంటే పై చదువులు ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తపరిచారు అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు 33 రూపాయల అరవై పైసలు తోటి మూడు పూటల భోజనం పెట్టడం ద్వారా పౌష్టికాహారం ఎలా సాధ్యమవుతుంది న్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు అత్యాచారాలు దొంగతనాలు చేసిన వారికి నిందితులకు 50పై చిలుకు రూపాయల తోటి మూడు పూట భోజనం పెడుతున్నారంటే విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ ఉన్నట్టుగా స్పష్టంగా కనబడుతుంది విద్యార్థుల సమస్యలు తెలియజేయడమంటే



ఇంతవరకు కూడా కొత్త ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దుర్మార్గమైన విషయమని తక్షణమే విద్యాశాఖ నియమించాలని అన్నారు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారానికి చేసే ఈ దీక్ష ఇంతటితో ఆగదు ఈనెల 27 న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు సమస్యలు పరిష్కరించ కుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ,పొట్ల రాకేష్,జిల్లెల్ల ఇద్ది రాములు, నెర్లపల్లి జైచరణ్,గోలి శివ,ఉంగరాలు శివయ్య, నేలపల్లి భాను, కావ్య, నందిని, మంజుల, మహేశ్వరి, రామావత్ చరణ్ తేజ్, అశోక్, పాల్గొన్నారు.



## పాదాచారులకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా డివైడర్ల ఏర్పాటు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు మధ్యలో వుండే డివైడర్ కొన్ని చోట్ల ధ్వంసమై కొంతమంది రోడ్డుకు అటు ఇటు బైక్లతో రోడ్డు ను దాటుతుండగా దాటే వారి వల్ల పాదచారులకు, వాహన దారులకు కలిగే ఇబ్బందిని గమనించిన పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు ప్రమాద నివారణకు తనకు తెలిసిన వారి సహకారముతో కంకర, సిమెంట్ తో డివైడర్ ను నిర్మించారు. అక్కడే వుండి ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకుంటూ పని చేయించినందుకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదం జరిగినాక హాస్పటల్స్ కు వెళ్లి ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకునే బదులు ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పట్టణాన్ని ట్రాఫిక్ విభాగములో, ప్రమాదాల నివారణలో అగ్రగామిగా నిలపాలని కోరారు. కార్యక్రమములో ఏఎస్ఐ జాఫర్,కానిస్టేబుల్స్ క్రాంతి, నాగరాజు, సత్యనారాయణ, హెూమ్ గార్డ్ కొడిరెక్క కిరణ్ లు పాల్గొన్నారు.

## నేడు ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు - హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా

మిర్యాలగూడ , సెప్టెంబర్ 23:– (వార్త మిర్రర్)ఈ నెల 24నమిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం అవరణలోని రైతువేదికలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ లు తెలిపారు. అవగాహన సదస్సుకు జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖాధికారి వివిఎస్ సాయిబాబా, ఎపిడి శ్రీనివాస్. సీనియర్ అగ్రోనమిస్ట్ డాక్టర్ సుబ్బారావు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పతంజలి హెడ్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ పాల్గొంటారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రోగులతో మాట్లాడారు. అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలన రోగులు దూరప్రాంతాల నుంచి వచ్చి వెయిట్ చేస్తూ ఉండటం తగదన్నారు.వైద్యులు సిబ్బంది సమయ పాలన పాటించాలని 10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యమందేలా చూడాలని అన్నారు.ముఖ్యంగా హాస్పిటల్ కు వచ్చిన ద ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదని కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## చెన్నై బతుకమ్మ సంబరాల వేడుకలకు మల్లికంటి వీరన్న కు ఆహ్వానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23... చెన్నై తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 2న శ్రీ కన్యకా పరమేశ్వరి మహిళా కళాశాల మైదానంలో జరగనున్న చెన్నై బతుకమ్మ సంబరాలకు బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న కు ఆహ్వానం అందింది. తమిళనాడు చెన్నై తెలంగాణ సంఘం బతుకమ్మ సంబరాలకు తెలంగాణ సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు అంజయ్య, పరశురాములు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ కే షఫీ, సిహెచ్ నరసింహ, ఎన్ అశోక్, సి. అంజయ్య, సిహెచ్ గిరి, సిహెచ్ రామ్మూర్తి ,ఎన్ అశోక్, తమిళనాడు కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శిమల్లికంటి రమేష్ అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొని వీరన్న కు ఆహ్వాన పత్రికను అందజేశారు.



## తిరుపతి శ్రీవారి లడ్డు తయారి లో జంతువుల కొవ్వును వాడకాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపిన న్యాయవాధులు.

ఎల్బీనగర్, 23 సెప్టెంబర్ విహెచ్ పి విధి ప్రకోస్ట లీగల్ సెల్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రమైన లడ్డులో జంతువుల కొవ్వు పదార్థాలు కలుస్తున్నాయన్న సంఘటన పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి సంఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పలువురు జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా న్యాయవాద సంఘం ప్రధానా కార్యదర్శి గులగారి కృష్ణా, విహెచ్ పి తెలంగాణ ప్రాంత కో- కన్వీనర్ వనం శ్రీకాంత్, వట్టికూటి అంజయ్య గౌడ్, రంగా ప్రవీణ్ కుమార్, జక్కరాజు రంజిత్ కుమార్, శ్రీకర్ , పరమేష్, చిరంజీవి, గురువయ్య, సంగిశెట్టి నరసింహ, ఉప్పల సుధాకర్, ప్రసాద్, వినోద్ కుమార్, కృష్ణమూర్తి , నాగేశ్వర్, కె.అంజయ్య , అరవింద రెడ్డి, సన్నీ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమ్మడి తెలంగాణ, ఏపీ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ఇట్టి వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి తగు చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. తిరుపతి లడ్డు ప్రసాదం పవిత్రతను కాపాడానికి చర్యలు తిసుకోవలని సుచించారు.



## స్టడీ టూర్ లో భాగంగా యూపీ సీఎం ను కలిసిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి

ఎల్బీనగర్, 23 సెప్టెంబర్

అభివృద్ధి పనుల పట్ల అవగాహన కలిగించుకోవడానికి ఉత్తర ప్రదేశ్ లక్నోకు వెళ్లిన వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి తో పాటు పలువురు కార్పొరేటర్లతో యూపీ ముఖ్యమంత్రిని కలిసి పలు అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. డెవలప్మెంట్ ప్రోగ్రాం పాల్గొన్న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అనేక అభివృద్ధి పనుల విషయం పట్ల స్పష్టంగా అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్, హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తో పాటు జిహెచ్ఎంసి కార్పొరేటర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారులు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ల ను కలసి శాలువాతో సత్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్ 23 సెప్టెంబర్

తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు) మార్కెట్ చైర్మన్ గా నియమించడానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (సీఎం ప్రజా వ్యవరాలు) వేం నరేందర్ రెడ్డి ని, శాసనమండలి సభ్యులు, మాజి మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సోమవారం వారి నివాసాలలో కలిసి గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, %ౌ%గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, జైపాల్ రెడ్డి, ఇబ్రహీం ల ను అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్ పాలక వర్గానికి తోడ్పాటు అంద చేస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పారని చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు.



## ఈ నెల 28న ఎఐఎఫ్డివై రాష్ట్ర సభ కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ , సెప్టెంబర్ 23:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడలో రాష్ట్రస్థాయి యువజన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి కరపత్రవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్డివై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య పెనుసవాల్గా మారిందన్నారు. కులమత మూఢ విశ్వాసాల మత్తు పదార్థాలు సంఘ వ్యతిరేక కార్యకలాపాలు విష సంస్కృతితో యువతను పాలకులు తప్పుడు దారి పట్టిస్తున్నారన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం 3 దఫాలుగా దేశాన్ని పాలిస్తూ యువతి యువకుల సమస్యలను ఏవి పరిష్కరించలేదన్నారు. సయ్యద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఈ నెల 28న వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగే ఏఐఎఫ్డివై రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కాశి మోహన్ భరత్ వంశి బన్నీ నాని పాల్గొన్నారు

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి చరిత్రలో ఎన్ని లేని విధంగా సింగరేణి కాంటాక్ట్ ఉద్యోగులకు సైతం లాభాల వాటాను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ల చిత్రపటానికి ఐఎన్టీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఐఎన్టియుసి పట్టణాధ్యక్షుడు రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ లు హాజరై రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జనక్ ప్రసాద్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారి కాంట్రాక్టు ఉద్యోగులకు సింగరేణి లాభాలు వాటాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను కట్టు బానిసలుగా చూస్తూ, వారితో వెట్టి చాకిరి చేయించుకుని, నయా పైసా లాభాల వాటా ఇవ్వలేదని విమర్శించారు. 50 సంవత్సరాలుగా ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కార్మిక క్షేత్రంలో ఉంటూ, కార్మిక సమస్యలపై కడుపు నొప్పిని పోరాటాలు చేసిన యోధుడని కొనియాడారు.



రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 20 లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగుల ఆశలను, ఆశయాలను నెరవేర్చడంలో భాగంగానే మొదటగా సింగరేణిలో శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే మొట్టమొదటిసారిగా లాభాల బోనస్ ను కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటింపజేశారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, కోల్ బెల్ట్ ప్రాంత మంత్రులకు, ఎమ్మెల్యేలు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లూరి లక్ష్మణ్, మిట్ట సూర్యనారాయణ, వెంకటస్వామి, రవి, మురళి, సాంబయ్య, శ్రీనివాస్, ఐఎన్టియుసి కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు మహేందర్ లు పాల్గొన్నారు.

# సిఐటియు కృషితోనే సెక్యూరిటీ గార్డులకు ఏరియర్స్

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) కృషి ఫలితంగా జిల్లాలో సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని 135 మంది సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఏప్రిల్ 2021 లో చెల్లించవలసిన ఏరియాస్ ను యాజమాన్యం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఖాతాలో నేరుగా జమ చేసిందని సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్ లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కాంట్రాక్టర్ మారిండనే పేరుతో ఏప్రిల్ 2021లో 11 రోజుల ఏరియాస్ ను సెక్యూరిటీ గార్డులకు చెల్లించలేదని, దీనిపై సిఐటియు అనేకం మార్లు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడంతో సెంట్రల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్, మంచిర్యాల వద్ద కేసు వేయడం జరిగిందన్నారు. అనంతరం సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు రావాల్సిన ఏరియాస్ ను కార్మికుల ఖాతాలో సెప్టెంబర్ 20, 2024 న జమ చేసిందన్నారు. అదేవిధంగా ఆనాడు వేసిన కేసు ఫలితంగానే ఫ్రీ మెడికల్ వచ్చిందని, దీని ద్వారా మెడికల్ చేయించుకునే ప్రతి సెక్యూరిటీ గార్డుకు 2500 రూపాయలు మిగులుతుందని తెలిపారు. దీంతోపాటు సెక్యూరిటీ గార్డుల వివరాలను మొత్తం ఆన్లైన్ చేసి, రెగ్యులర్గా సింగరేణి ఆసుపత్రి పంపుతూ, వారికి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్మికులకు రావాల్సిన హక్కులు



సాధించేందుకు సిఐటియు ఎంతటి పోరాటమైన నిర్వహించి, హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. ఏరియాస్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించిన ఏరియా సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ కు, ఇతర అధికారులకు, పర్సనల్ అధికారులకు, లేబర్ కమిషనర్ వద్ద కేసు వేసి గెలిపించిన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హైకోర్టుకు చేరిన మందమర్రి ఎన్నికల అంశం

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

మందమర్రి లో స్థానిక సంస్థల ఎన్నికలపై మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించి, రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం పిటిషన్ స్వీకరించిన హైకోర్టు దానిపై కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, మందమర్రి లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టులో మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి కి గత 30 సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుందని, రాష్ట్ర హైకోర్టులో ఈ అంశంపై సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 7, 1951లో రాష్ట్రపతి షెడ్యూల్ ప్రాంతాల జాబితా పార్ట్ బి విడుదల చేయడంతో నాటి హైదరాబాద్ రాష్ట్రం, అదిలాబాద్ జిల్లా, లక్షెట్టిపేట్ తాలుక లోని మందమర్రితో పాటు మరో 18 గ్రామాలను ఏజెన్సీ పరిధిలోకి చేర్చింది. మే 8, 1995న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మందమర్రి ని మున్సిపాలిటీగా ప్రకటిస్తూ, జీవో విడుదల చేసి, మే 29,1998న మున్సిపాలిటీకి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా, నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా అప్పటి మందమర్రి మాజీ సర్పంచ్ మద్ది రాంచందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జూన్ 19, 1998లో ఎన్నికలు నిలిచిపోయాయని, ఏప్రిల్ 5 2005న వాయిదాలకు ఎవరు హాజరు కాకపోవడంతో ఆ కేసు డిస్మిస్ చేయడం జరిగిందని వివరించారు. మందమరి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న 2024న హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. గత 26 సంవత్సరాల తర్వాత ఎన్నికలపై మరోసారి హైకోర్టును ఆశ్రయించి, అడ్వకేట్ జెల్లా శ్రీకాంత్ పిటిషన్ దాఖలు చేయగా, సీనియర్ అడ్వకేట్




రవీందర్ రెడ్డి పిటిషన్ పై వాదనలు వినిపించారు. పిటిషన్ ను విచారణ స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ రాధే, జస్టిస్ శ్రీనివాస్ రావు తో కూడిన ద్విసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీలు జారీ చేసి, వివరణ ఇవ్వాలని రెండు వారాల గడువు విధించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు కస్తూరి శ్రీనాథ్ చారి, గంట రాకేష్, గుడికందుల రమేష్, మోసినేని అరుణ్, పాలమాకుల భీమ్సేన్, సోనాల్ శర్మ, బూబత్తుల శ్రీనివాస్, రామంచ తిరుపతి, పెద్ది భార్గవ్, వడ్డేపల్లి సాయికృష్ణ, మాయా శ్రీనివాస్, మేసినేని నగేష్, ముజాహిద్, సిద్దాని రాజయ్య లు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా పిఎల్ఆర్ బోనస్ సాధించి తీరుతాం

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు పర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ బోనస్) ఆశాజనకంగా సాధించి తీరుతామని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ , జేబీసీసీఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిఎల్ఆర్ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం సెప్టెంబర్ 29, 2024న న్యూఢిల్లీలోని కోలిండియా కార్యాలయం, స్కోప్ కాంప్లెక్స్, లూథి రోడ్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి బిఎంఎస్ తోపాటు సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ జాతీయ కార్మిక సంఘాల నేతలు, కోలిండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. గత సంవత్సరం బొగ్గు గని కార్మికులకు 85,500 పిఎల్ఆర్ బోనస్ చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం ఆశాజనకంగా బోనస్ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నేతలు సుధీర్ గురుడే, మజ్రుల్ అక్సు అన్సారీ, బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు పాల్గొన్నారు.



## మిర్చి, టొమాటో,వంకాయ పెంపకం పై విద్యార్థులకు అవగాహన

డిండి సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ::::

డిండి మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు సోమవారం అచ్చంపేట మండలం పరిధిలో ని హాజీపూర్ లో వన నర్సరీ లో మిర్చి టమాటో వంకాయ పెంపకం పై వృత్తివిద్యా అధ్యాపకులు బయ్య సందీప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు క్లాస్ రూమ్ లోనే కాకుండా స్వయంగా పంటలను ఎలా పండిస్తారు అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు ఇలాంటి వృత్తి విద్య కోర్సుని అందించిన సర్వ శిక్ష అభియాన్ మరియు స్కిల్ ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ వారికి విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు .ఈ పరిశీలనలో ఉపాధ్యాయులు విజయ్ చెన్నయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా మాజీ మంత్రి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు - పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

వార్త మిర్రర్ శంషాబాద్ శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, జన్మదినం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మాజీ మంత్రి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొని పూల బొకే శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించడమే కాకుండా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నర్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ మంత్రి పిఏ మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసరాలను, కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా సోమవారం పట్టణంలోని సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్క్ లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, సుమారు 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు సన్నాహక దశ, అక్టోబర్ 1 నుంచి 31 వరకు అమలు దశ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు ,కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా అటవీ శాఖ అధికారి రమణారెడ్డి, ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి, క్వాలిటీ అధికారి ప్రదీప్ కుమార్, ఈ అండ్ ఎం ఎస్ఈ ఈ కృష్ణారెడ్డి, ఏరియా డివైపిఎం ఆసిఫ్ లు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

నిరుపేదలకు, నిస్సహాయులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ, తోచినంత సహాయం చేయడం జరుగుతుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. గడ్డం మహిపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మధుసూదన్ రెడ్డి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు లంబడి తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని తెలిపారు. వృత్తి రీత్యా డ్రైవర్ అయిన మధుసూదన్ రెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో అతని కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి కార్యక్రమానికి సహకరించిన గడ్డం మహిపాల్ రెడ్డికి అతని కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడంతో పాటు గడ్డం మహిపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు దిలీప్ సంజయ్ లు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో అక్రమ నిర్మాణాలు తొలగించాలి



మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో డ్రైనేజీ మీద కట్టిన అక్రమ నిర్మాణాలను రెండు రోజుల్లో తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. అక్రమ కట్టడాలతో తమ ఇళ్లల్లోకి డ్రైనేజీ నీళ్లు వస్తున్నాయని గత కొద్ది రోజులుగా భగత్ సింగ్ నగర్ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో సోమవారం మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాల మీద చర్యలు తీసుకొనే చర్యల్లో భాగంగా వాటిని తొలగించేందుకు సంసిద్ధం అయ్యారు. ఈ సమయంలో మార్కెట్ వ్యాపారులు, పలువురు నిర్మాణాలు తొలగించేందుకు రెండు రోజులు సమయం కావాలని కోరగా, రెండు రోజుల్లో నిర్మాణాలు తొలగించాల్సిందిగా సూచించారు. కాగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ సిబ్బంది సమాయత్తం పట్టణంలో సైతం హైడ్రా తరహాలో అక్రమ కట్టడాల నిర్మాణాలు తొలగించడం జరుగుతుందని పట్టణ వ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ నగర్ ప్రజలు మాట్లాడుతూ, గత రెండు వారాలుగా మార్కెట్ వెనకాల డ్రైనేజీ మీద కట్టిన అక్రమ కట్టడాలపై కాలనీవాసులు చేస్తున్న పోరాటానికి మున్సిపల్ సిబ్బంది సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, చర్యలను వాయిదా వేయడం పై ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నామన్నారు. రెండు రోజులు సమయం అడగడంతో రెండు రోజుల తర్వాత జరిగే కార్యక్రమం నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ ముడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, బస్తీ వాసులు రాయబారపు కిరణ్, రసూల్, గంగన్న, జమాల్, వెంకన్న, సమిందర్ లు పాల్గొన్నారు.



## వాస్తవ లాభాలపై 33 శాతం లాభాల వాటా చెల్లించాలి

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో వచ్చిన వాస్తవ లాభాలైన 4701 కోట్ల రూపాయల వాస్తవ లాభాలపై సింగరేణి కార్మికులకు 33 % లాభాల వాటా చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టిబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ల ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో టిబిజికేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఏరియాలోని కేకే ఓసిపి పై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేడిపల్లి సంపత్ పాల్గొనగా, కేకే 5 గని పై జే రవీందర్ లు పాల్గొని, నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరొకసారి లాభాల వాటాను పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూపతిపూర్ లో స్వచ్ఛ భారత్ అభియాన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో భూపతిపూర్ గ్రామంలో ప్యాక్స్ పరిసర ప్రాంతం శుభ్రం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి రాజశేఖర్, ఆకుల మహేష్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మి నారాయణ, బూత్ అధ్యక్షులు మండల ప్రవీణ్, మంగళరపు రాము,ఆనుగంటి నాగరాజు, గంగారెడ్డి , కార్యకర్తలు సంకోజీ మహేష్, కొమ్ముల వెంకట్ రెడ్డి, ఏలేటి రమేష్, గుండోజీ రాజేంద్ర ప్రసాద్,రవి, నాగెల్లి తిరుపతి, కంటే భూమేష్,బొడ్డుపెల్లి రాజేందర్, నరేందర్,చంద్ర ప్రకాష్, బంటి , నేతుల తిరుపతి పాల్గొన్నారు.

# ప్రజలు అనధికార చీటీలు వేయొద్దూ పెందుర్తి ప్రాంతాలు వారుని కోరారు.

విశాఖపట్నం వార్త మిర్రర్ పెందుర్తి, గాంధీనగర్ పరిసరప్రాంతాలలో చీటీలు, ఇంకా దసరా, సంక్రాంతి, వరలక్ష్మి వ్రత చీటీ, సాయిరాం గోల్డ్ లక్కీ డ్రా మొదలగు స్కీమ్ లలో అధిక లాభాలు ఆశ చూపి మధ్యతరగతి వాళ్లం అయిన సుమారు 540 మంది వద్ద నుండి డబ్బులు వసూలు చేసి రూ.14 కోట్లు మేర మోసం చేసిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, సివిల్ కాంట్రాక్టర్ సిల్లా ప్రసాదరావు కుమార్తె కంచి మాధవి , ఆమె కుటుంబ సభ్యులు నుండి మా బాధితులు అందరికి న్యాయం చేయవలసిందిగా బాధితులు కోరారు. ఈమేరకు మీడియా సమక్షంలో సదరు విషయాలను/వివరాలను తెలియజేయుటకు సోమవారం ఉదయం డాబాగార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. కొలుపూరి నారాయణమ్మ , మాట్లాడుతూ, ప్రసాద రావు రావు, విజయ లక్ష్మి, దంపతులు కుమార్తె మాధవి 2018 నుంచి చీటీలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి లబ్దిదారులకు చెల్లింపులు ఆపేసారు. స్థలాలు అమ్మి డబ్బులు ఇస్తానన్నారు. కానీ, 19 మందికి ఐ పినోటీసులు ఇచ్చారు. ఆగస్టు 5 న ఫిర్యాదు, రిమాండ్ వేశారు. అలాగే, 13 న బెయిల్ మీద వచ్చారు. ఎస్సీ, ఎస్టీ లను తమ బాధితుల మీద ఉదిగోల్పుతున్నారు. ముగ్గురు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అందరూ మద్య తరగతి ప్రజలే చీటీలు వేశారు అన్నారు. 2022 నుంచి వరలక్ష్మి వ్రతం చీటీలు, సంక్రాంతి చీటీలు కట్టమని అన్నారు. ప్రసాద రావు ఇంటిపై గతంలో వైసిపి, ఇప్పుడు జన సేన పార్టీ జెండా ఎగురుతున్నాయి అన్నారు. మూడు నెలలకో




కొత్త కారు కొంటారు అని గుర్తు చేశారు. ప్రసాద రావు అస్తులు వేలం వేసి ప్రభుత్వం బాధితులు డబ్బులు వాపసు చేయాలని ఆమె కోరారు. పీలా జ్యోతి మాట్లాడుతూ, తనకు 15 లక్షలు 5 లక్షలు మాత్రమే ఇచ్చారు. మరో రెండు నెలలు ఆగితే డబ్బులు ఇస్తాం అని మభ్యబెట్టారు. బ్యాంకు రుణం తీసుకుని మరీ చీటీలు కట్టాను అన్నారు. బాధితులను బెదిరిస్తున్నారు. ప్రజలు అనధికార చీటీలు వేయొద్దూ అని కోరారు. మీడియా సమావేశంలో అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

## మా అకాడమీ లో నేర్చుకున్న వారు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకోవాలి - అభిలాష్,ఇమ్రాన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 23.... బషీర్ బాగ్ లో నీ బిలియర్డ్ స్నూకర్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ స్నూకర్ అండ్ బిలర్డ్స్ 2024 కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు నవీన్ గౌడ్,తెలంగాణ క్యూ స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అప్పారావు , హాజరయ్యారు ... ఈ కార్యక్రమంలో టోర్నమెంట్లో గెలిచిన వారికి బహుమతులు మరియు పారితోషకం అందజేశారు .15 రెడ్ విన్నర్ ముస్తక్ ఖాన్,రన్నర్ అప్ పి.సాయి,6 రెడ్ స్నూకర్ విన్నర్ ఇమ్రాన్ నజీర్,రన్నర్ అప్ మీర్ అబెద్ అలి,జూనియర్ స్నూకర్ బాయ్స్ విన్నర్ పి.సాయి,రన్నర్ అప్ సయ్యద్ మొయిస్,సీనియర్ స్నూకర్ గర్ల్స్ విన్నర్ గొట్టిముక్కల శివని,రన్నర్ అప్ మోక్షిత ,సబ్ జూనియర్ స్నూకర్ బాయ్స్ విన్నర్ అబ్దుల్ నవజ్,రన్నర్ అప్ సయ్యద్ షోయబ్,జూనియర్ స్నూకర్ గర్ల్స్ విన్నర్ పవిత్ర,రన్నర్ అప్ మొక్షిత,బిలియర్డ్ విన్నర్ ఏం.ఎన్.రంజిత్,రన్నర్ అప్ అప్ మొహమ్మద్ నిజాముద్దీన్....టాప్ 32 మెంబెర్స్ కి మెడల్స్ ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా ఓనర్స్ అభిలాష్ మరియు ఇమ్రాన్ మాట్లాడుతూ బషీర్ బాగ్ లో బిలియర్డ్ స్నూకర్ అకాడమీ క్రీడాకారులకు టోర్నమెంట్లు నిర్వహించడం జరిగింది..ఇందులో గెలిచిన వారికి వారి ప్రతిభ ప్రకారం వారికి బహుమతులు ఇచ్చాము ..మేము చాలా సంవత్సరాల నుండి ఈ స్నూకర్ గేమ్ అడి ఉన్నాము .. మా దగ్గర వచ్చే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలు అరోధిచాలి ..క్రమశిక్షణతో అడి జాతీయ మరియు అంతర్జాతీయ



అవార్డులు అందుకోవాలి అని మా కోరిక ...క్రీడాకారులకు ఎలాంటి వాతావరణం లో ఉంటే మంచిగా ఆడుతారో మాకు తెలుసు..అదే విధంగా వారికి ఎలాంటి ఇబ్బంది కలగా కుండా వారిని ప్రోత్సహించి ఉన్నత శిఖరాలు అరోధించేలా తోడ్పడుతం అని అన్నారు

# కేటీఆర్ తో సమావేశమైన బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ లోని తెలంగాణ భవనంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, ఇటీవల చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి విషయాలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో చర్చించడం జరిగిందని తెలిపారు. బాల్క సుమన్ రెండు, మూడు రోజుల్లో నియోజకవర్గంలో పర్యటించి, ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై చర్చించి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపి, వారిపై జరుగుతున్న దాడుల గురించి సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే విధంగా ఎలాంటి వ్యూహాలు అవలంబించాలో దిశ, నిర్దేశం సైతం చేయనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయిస్తున్న విషయాన్ని సైతం బాల్క సుమన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ బధా నాయకులు అటు బిఆర్ఎస్ నాయకులను, ఇటు ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ, వారిని ఇబ్బంది పెడుతున్న విషయాలను సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా నమ్మించి మోసం చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో వైఫల్యం చెందిందని ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. కచ్చితంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఆ



పార్టీ నాయకులకు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్తారని, అప్పటివరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా పరిస్థితులకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా నాయకుడు నడిపెల్లి విజిత్ రావు లు పాల్గొన్నారు.

## గంజాయి నిందితులపై నిరంతరం నిఘా

### - కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మందమర్రి సెప్టెంబర్ 23: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో కేసులు నమోదైన నిందితులపై నిరంతరం నిఘా ఉంటుందని కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని కాసీపేట మండలంలోని సోమాగూడెం, చొప్పరపల్లి, కాసీపేట, కోమటి చేను తదితర గ్రామాలలో సోమవారం కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో నార్కోటిక్ డాగ్ చే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాలతో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ల సూచనలతో గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తులను, గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని, నార్కోటిక్ డాగ్ తో వారి ఇండ్లు, పరిసర ప్రాంతాలు, అదేవిధంగా గంజాయి సేవించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. గంజాయి నిషేధిత పదార్థాల గురించి ప్రజలకు ఏమైనా




సమాచారం తెలిసిన యెడల స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా గంజాయి కేసులో ఉన్న పాత నేరస్తులతో మాట్లాడుతూ, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి.



విశాఖపట్నం వార్త మిర్రర్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, కంచర్ల అచ్యుతరావు చినగదిలి రాధాకృష్ణ నగర్లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్స వములు ఘనంగా జరుగుతున్నాయి. 24 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి 24 రోజులు ఉత్సవాలు చేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన లోకల్ టాలెంట్ ప్రతిభా పురష్కారాలు -2024 కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ కొంత మంది వికృత చేష్టలకు పాల్పడుతూ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. హనుమాన్ యూత్ చక్కగా ఉత్సవాలు జరపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. హనుమాన్ యూత్ కు ఎల్లవేళలా తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయిని స్పష్టం చేశారు లోకల్ టాలెంట్ ప్రతిభా పురష్కారాలులో భాగంగా 2023-24 విద్యా సంవత్సరం లో 10 ఇంటర్మీడియట్ లలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ప్రతిభా పురష్కారాలు అందచేశారు. స్థానిక కళాకారులు , క్రీడా, విద్యారంగంలో ప్రసిద్ధి చెందిన వారికి జ్ఞాపికలు అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించి కూచిపూడి క్లాసికల్ కాంపిటేషన్ విజేతలకు బహుమతులు అందించి, టీచర్స్ కి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపకార్ చార్టిబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, హనుమాన్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు


## అంబేద్కర్ గారి విగ్రహం పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 23

పోచంపల్లి మండలం,భీమనపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ అన్ని దళిత సంఘాలను కలుపుకొని త్వరలోనే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన.నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి ఒక మతానికి సంబంధించిన వ్యక్తి కాదని అంబేద్కర్ అంటే అందరివాడని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత యావత్తు సమాజంపై ఉన్నదని అన్నారు.విగ్రహం పై దాడి చేసిన దుండగులను త్వరగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి.. సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 23 చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో సిపిఎం 11 గ్రామ మహాసభ పల్చం దశరథ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు వెల వెల పోతావునని అన్నారు గ్రామాలు వెనుకబాటుకు గురవుతా ఉన్నాయని అన్నారు ప్రజా ఉద్యమాలకు దిక్సూచి సిపిఎం పార్టీ అని అన్నారు. స్థానిక సమస్యలపై ఉద్యమించాలని అన్నారు గ్రామ మహాసభలో నూతన పార్టీ కార్యదర్శిగా పల్చం శంకరయ్య సహాయ కార్యదర్శిగా బందెల ఈశ్వర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, బోయ యాదయ్య సిపిఎం నాయకులు పున్న లక్ష్మయ్య, కోమటి గోవర్ధన్, దూసరి వెంకటేశం, జిల్లా బిక్షపతి, పల్చం వెంకటేశం, గంజి గణేష్, జిల్లా నరసింహ, ఉప్పు భద్రయ్య, పల్చం శంకరయ్య, బాత రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు